# ఆమె కథ



ఎమ్.వెంకట్రావ్

ఆరు నెలల క్రితం కాబోలు—మొదటిసారిగా ఆమెను చూశాను. రైల్వే స్టేషన్‌కి వెళ్లేతోవలో కొండమీది పెంకుటింటిముందు కూచుని ఉందామె. రోడ్డుమీంచి అట్టే ఎత్తుగాలేదు ఆ ఇల్లు. ఆ ఇంటి తలుపులు ఎప్పుడూ తాళంవేసే ఉండేవి. నాకు తెలిసినంతవరకూ అందులో ఎవరూ నివసించటంలేదు. మరి ఈమె ఎవరు? ఆ పెంకుటింటికి కొన్ని గజాలు అవతలగా ఏడెనిమిది పాక లున్నాయి. వాటిల్లో ఎవరో కూలీ నాలీ చేసుకునే జనం ఉంటున్నారు. ఆమె వాళ్ల తాలూకు కావటానికి ఆస్కారం లేదు. ఆమె ఎవరో గాని, శ్రామిక వర్గానికి చెందినది కాదని మాత్రం చెప్పగలను.

ఆరోజున ఆమెను గురించి అంతకన్నా ఆలోచించలేదు. ఆ అవసరం మాత్రం ఎలా ఉంటుంది గనక? ఆ తర్వాత చాలా రోజులు గడిచాయి. దాదాపు ప్రతిరోజూ ఆమె నాకక్కడ కనిపిస్తూనేఉంది. ఒంటిమీదఉన్న బట్టలు నానాటికీ పేలికలై పోతున్నాయి. అందర్లా గాక, 'ఎవరో అభాగ్యురాలు' అని జాలిపడేవాణ్ణి. ఆమెను పలకరించాలన్న ఊహే కలిగిందికాదు. ఎందుకు కలగలేదంటే—సమాధానం చెప్పలేనేమో? జాలిపడటానికీ, దాన్ని తెలిసిన వాళ్ల దగ్గర ప్రదర్శించటానికి ఉత్సాహించినంతగా, కార్యరూపంలో పెట్టటానికి ప్రయత్నించక పోవటం—లేక ఆ ఆసక్తి లేకకోపోవటం అనే గుణం నాలో ఉండటమే కావచ్చు కారణం. ఏమైనా చివరికి జరిగిందిమాత్రం ఆమే నన్ను పలకరించటం.

ఆరోజున, నేను అంతదూరంనించే ఆ పెంకుటింటివేపు చూస్తూ, (మామూలు ప్రకారం) అక్కడికి చేరుకున్నాను. ఆమె అక్కడ కనిపించలేదు. మనం రోజూ చూడటానికి అలవాటుపడ్డ దృశ్యం—దాంతో మనకి అవసరం, సంబంధం లేకపోయినా—ఒకనాడు చూళ్లేకపోతే మనసు వెలితిగా ఐపోతుంది. నాకప్పుడు అలాగే ఐంది. ఆమె ఏమైందో, ఎందుకు కనిపించలేదోనన్న ఆరాటం కలిగింది. ఒక్కక్షణం ఆగి, పెంకుటింటివైపు పరీక్షగా చూశాను. ఊహూ! ఆమె యెక్కడా లేదు. రోడ్డుమీద నడుస్తున్న ఒకరిద్దరు నన్ను చూసి ఆగి, "ఏమిటా?" అన్నట్టు చూడటం గమనించి సిగ్గుపడి ముందుకు కదిలాను. నాలుగైదు అడుగులు వేశానో లేదో ఆమె ఎదురుగా, స్టేషన్ వైపునించి వస్తూ కనిపించింది. అప్రయత్నంగా నా నడక వేగం తగ్గింది.

అంత దగ్గరగా ఆమెను చూడడం అదే మొదటిసారి. ఆమె అప్పటి అవతారం మరింత బాధాకరమైంది. బట్టలు చినిగి, మాసి, కంపుకొడుతున్నాయి. సంస్కారం లేకుండా పోయిన జుట్టు అట్టలు కట్టుకుపోయింది. బాహ్యంగా అలా ఉన్నా, ఆమె ఒకనాడు చాలా అందంగా ఉండేదన్న విషయాన్ని లోతుకుపోయినా, మినుకు మినుకుమంటున్న నేత్రాలూ, ఎండిపోయినా రంగు చెడని అధరాలూ చాటి చెప్తాయి. వయస్సు కూడా ముప్ఫైఅయిదుకి

మించిఉండదు. మెడలో ఏవో పిచి పూసల దండలూ, చెవులకి దుద్దులూ తాలూకా. చిల్లులు కనిపించాయి. నా పాదాలు ఆగిపోయాయి. ఆమె నా వంకచూసి నవ్వి, "ఒక అణా ఉంటే ఇస్తావా?" అన్నది ఆ నవ్వు చూడగానే, పీడ కలలో ఉలిక్కిపడిన వాడిలా అయిపోయింది నా మొహం

జేబులోంచి అణా తీసి ఆమె కిచ్చాను. ఆమె అది తీసుకుని చరచరా వెళ్ళిపోయింది దూరంగా రావిచెట్టు దగ్గర మొక్కజొన్న పొత్తులు కాలుస్తున్న ముసలమ్మ దగ్గరకుపోయి ఒకటి కొన్నది. అది తింటూ, కొండెక్కి ఆ పెంకుటింటిముందు కూచుంది. నేను ముందుకు సాగినా, ఆలోచనలు మాత్రం మరింత బలవత్తరమైనాయి. ఎవరామె? ఆ సంగతి ఎవర్ని అడిగేట్లు?

మరికొన్ని రోజులు గడిచాయి. ఆరోజున రాఘవరావూ, నేనూ కలిసి స్టేషన్ కొస్తున్నాము ఆమె కనిపించగానే "ఇదింకా బతికే ఉందే?" అన్నాడు రాఘవరావు నా కదో ఆధారం దొరికి నట్లైంది "ఆవిడ నీకు తెలుసా?" అన్నాను.

"ఆవిడేమిటోయ్ ఆవిడ!" అన్నాడు తను నిరసనగ

ఏదో గాథ ఉంది కాబోలు ననుకున్నాను. "ఎవరేమిటి?" అన్నాను.

రాఘవరావు తన సహజ ధోరణిలోనే, "ఒక మహా తల్లిలే! పెళ్ళికీ, ప్రేమకీ విడి విడిగా ఏర్పాట్లు చేసుకున్న పతివ్రత" అన్నాడు

కొంత అర్థమైం దనుకున్నాను. "మరి ఇలా గెందుకైంది?" అన్నాను.

"కర్మ పరిపక్వం పొంది"

అతను అంత విసురుగా సమాధానం చెప్పటంతో, వివరాలు తెలుసుకోవాలన్న కాంక్షను అణుచుకున్నాను. రాఘవరావును బ్రతిమలాడవలసిన అవసరం కనిపించలేద. ఆమె మాత్రం ఆ పెంకుటింటిముందు నిశ్చలంగా కూచుని ఉంది. మేం ఇద్దరం మౌనంగానే రైల్వే ఓవర్ బ్రిడ్జి దాటాం. మరి నాలుగడుగులు వేశాక, రాఘవరావు తనంతట తానే చెప్పాడు: "దాన్ని మొగుడు వదిలేశాడ. బాధ్యత లేదుకదా అనే భరవసాతో ప్రేమ కలాపాలు సాగించిన జావగాడు చల్లగా జారుకున్నాడు. కొన్నాళ్లపాటు పుట్టింటిలో గడిపింది. ఆ తర్వాత ఎందుచేతనో మతి చెలించిపోయి అలా తయారైంది."

"పిచ్చిదానిలాగా కనిపించదే?" అన్నాను.

"పిచ్చివాళ్ళంటే ఇరవై నాలుగ్గంటలూ వెర్రి వేషాలు వేస్తూంటారనా? రణపిచ్చి పట్టినా కొంతసేపు మామూలు తెలివుంటుంది."

"అతన్నమాట ఆ అమ్మాయి కథ?"

"అమ్మాయి, ఆవిడ అని పెద్ద పదా లుపయోగిస్తున్నా వేమిటోయ్? దాని గ్రంథం తెలిశాక కూడా?"

రాఘవరావు చెప్పిందాన్ని కొట్టిపారెయ్యలేక పోయినా, ఆమెను గురించి చౌకగా మాట్లాడలేక పోయాను. పూర్తిగా నిజం తెలియదుకదా ఎవరికైనా? ఇతను చెప్పేది కొంతవరకూ నిజంకావచ్చును. అంతమాత్రంచేత ఆమెను దూషించాలా?

"వాళ్లాయన్ని చూశావా?" అన్నాడు రాఘవరావు తిరిగి.

"ఈ ఊరేనా?"

"ఆ కొండమీద పెంకుటింట్లో ఉండేవాళ్ళు. పెళ్ళాన్ని వదిలేశాక గాంధీనగరంలో ఉంటున్నాడు. మనిషి చాలా మంచివాడు.'

ఆయనకి రాఘవరావు ఇచ్చిన కితాబు నాలో ఏ సంచలనమూ కలిగించలేకపోయింది. ఆ తర్వాత చాలాసేపు ఆయన—మంచితనం గురించి చెప్పాడతను అందులో అసహజం ఏమీలేదు. మంచీ, చెడుల ప్రసక్తి వచ్చినప్పుడు, వ్యత్యాసం కోసం రెంటినీ భూతద్దంతో కొలవడం అందరికీ అలవాటైన పనే. అన్నింటికన్నా తేలికైన పని సానుభూతి వచనాలు పలకటం కనక, ఆ భూతద్దం మరి కాస్త పెద్ద సైజులో ఉండటమూ సహజమే. అంతా చెప్పటం ఐనాక, "ఐనా, ఏమిటి నీ కింత ఇంటరెస్టు?" అన్నాడు రాఘవరావు.

ఆ ప్రశ్నకి సమాధానం నా దగ్గర సిద్ధంగా లేదు. ప్రతి పనికీ వెనకాతల ఏదో ఒక కారణం ఉండి తీరాలన్నది ఒక సిద్ధాంతం అది సర్వే సర్వత్రా ఐనే నేమో కూడా. కాని, కొన్ని కారణాలు నమ్మశక్యంగా ఉండవు. ఆమెయందు ఒక రకమైన ఆసక్తి కలగటానికి మనః ప్రేరణే కారణం. అతి సామాన్యమైన దానినే ప్రత్యేక పరిస్థితుల్లో చూసినప్పుడు మనకి దానియందు ఆసక్తి కలుగుతుంది అందుకు పునాది మనసు. మనసు తర్కానికి నిలవనిది. బుద్ధి దాన్ని నమ్మదు హేళన చేస్తుంది. అందుకని మౌనం వహించక తప్పలేదు. రాఘవరావు రెట్టించి అడిగితే, "ఏం లేదు. ఊరికినే" అన్నాను

రెండు—మూడు రోజుల తర్వాత ఒకరోజున రాఘవరావే ఆమె భర్త సేతుమాధవరావును చూపించాడు. అతన్ని చూడంగానే ఎవరికైనా కలిగే అభిప్రాయం ఒకటే ననిపించింది. ఆ మనిషి దుర్మార్గుడు కాదు. అతను బక్కపల్చగా చామనఛాయలో ఉన్నాడు నుదుట గంధం—తిలకం ఉన్నది. మనిషి కాస్త ఆచార పరాయణుడిలా, పెద్దమనిషిలా కనిపించాడు. "ఆయన నీకు బాగా తెలుసా?" అన్నాను.

"చాలా బాగా తెలుసు. వాళ్ళింట్లో మనిషిలాగా మెదుల్తాను నేను" అన్నాడు రాఘవరావు.

"ఐతే అతని అనుమానం అదీ నీకు బాగానే తెలుసన్నమాట?"

రాఘవరావు నావంక ఏదో వింత—జంతువును చూసినట్లు చూసి, "మరి మొన్న చెప్పిందంతా ఏమిటి?" అన్నాడు.

"కోపగించుకోకు రాఘవరావు! నువ్వు కాస్త అతిగా చెప్పావేమో ననుకున్నాను."

"ఆయన్ని పిల్చి, అడుగుదామా?"

ఆ మాటలో అతని కోపం స్పష్టంగా ధ్వనించి, "వద్దులే పోనీ" అన్నాను

ఆ తర్వాత పోయి, పార్కులో కూచున్నాము ఇద్దరం సిగరెట్లు కాల్చుకుంటూ. కొంచెం సేపటికి మూర్తి వచ్చాడు. రావడమే "నా కొక సలహా చెప్పాలిరా మీరు" అన్నాడు కూచుంటూ.

"ఏమిటో?" అన్నాను నవ్వుతూ.

"ఒక దౌర్భాగ్యుణ్ణి తన్నాలి. ఎలాగ?"

వాడి దూకుడికి మరింత నవ్వొచ్చింది. "ఏం జరిగింది?" అన్నాను.

"సేతుమాధవరావని మా మేనత్తగారింట్లో అద్దె కుంటున్నాడు. ఇందాక రోడ్డుమీద కనిపించాడులే. వాళ్లమ్మ మళ్ళీ పెళ్లి చేసుకోమని పోరపెడుతోందిట. మొదటి పెళ్ళాన్ని నానా హింసలూ పెట్టి, లేనిపోని అభాండాలన్నీవేసి, ఇంట్లోంచి వెళ్ళగొట్టాడు. ఆమె ఏమైందో అతిగతీ తెలీదు. ఇప్పుడు

40 వ పేజీ చూడండి

# సరాగం

రాజశ్రీ

ఎవరోయి పిలిచింది
ఎవరోయి పలికింది
ఏమిటో ఈ మూగ రాగం
దేనికో లీలా సరాగం...

చిరుగాలి సాగింది
విరి బాల ఊగింది
నిశి రాణి పాడింది
శశి పొంగి ఆడింది...

కోనేటి చెంగలోన
కుముదిని గుసగుస మంది;
పికభామ గొంతులో
పీయూష మొలికింది...

కడలి శిబిరాన
కోటి కలలు వినిపించా
సంధ్యా విపంచినే
ప్రకృతి సారించె...

జంట రాశి కెరటాలు;
జంట తారు కిరణాలు—
నింగి నేలల సుధా
వీచికల నించె...

విశ్వానికే అది—
వింత మేల్కొలుపు
ప్రకృతి వినోదాల
క్రొత్త కలగలుపు...



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1 25న పైసలకు మాత్రము వి. పి గా పంపగలము. వి. పి ఛార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt Dev Dutt Shastri Raj Jyothishi (W P) JULLUNDUR CITY




జె.ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) ప్రై లి, పో. బా. నం. 1746, బొంబాయి


# ఆవేశం కథ

19-వ పేజీ తరువాయి

నో ఆడదాని కొంప తియ్యడానికి చూసు న్నాడు ... కెలాగైనా బుద్ధి చెప్పాలి"

రఘువరావు 'హుం' అన్నాడు

"నీ కెలా తెలుసురా ఇదంతా?" అన్నాను

"చెప్తానిగా మా మేనత్తగారింటో ఉంటున్నాని అంతకుముందు స్టేషన్ దగ్గర కొండవీటి ఉండేవాట్ట ఈ కథంతా వాడి తల్లే చెప్పింది మొన్నొక రోజున"

"అన్యాయంగా వెళ్లగొట్టాడనా?" అన్నాను తెల్లబోయి

"నీ బొంద ఎవరైనా అలా చెప్పుకొంటారా? నేపం అంతా ఆ దురదృష్ట వంత రాలిపైని తోసి చెప్పింది మామయ్య అనటం అందుకు వ్యతిరేకం జరిగి ఉంటుందని ఆ బావగారెవరో వచ్చి ఆయనతో గోల పెట్టాట్ట సేతుమాధవరావుని సలకనిస్తే, కన్నుమున్నాట్ట మా మామయ్య చేసేదేం లేక ఊరుకున్నాడు"

"నువ్వున్నావుగా దేశోద్ధారకుడివి కలుగ చేసుకో" అన్నాడు రాఘవరావు తూస్కారంగా.

"నిజంగానే కలుగజేసుకుందును—ఆవిడ కెక్కడుందో తెలిస్తే"

"ఇతే విను ఆ కొండవీటి పెంకుటింటిని య్యింలో పట్టుకు వేలాడులోంది" అన్నాడు రఘువరావు మరింత కటువుగా

మూర్తి ఒక్కక్షణం ఏమీ మాట్లాడలేదు.

ఒక్కక్షణము నా వంకా, రాఘవరావు వంకా గుచ్చి—గుచ్చి చూశాడు ఆ తర్వాత వాడ ఏమంటాడో వినాలనే ఉత్కంఠ కలగ సాగింది నాలో చివరికి "హుం పెద్ద " అన్నాడు.

రాఘవరావు పెద్దగా నవ్వి, "పెద్ద కబుర్లు చెబితివిగా? వెళ్లవేం?" అన్నాడు వెటకారంగా.

"ఏం వెళ్లకా? భయమా?" అన్నాడు మూర్తి.

"మరి వెళ్లు" అన్నాడు రాఘవరావు సవాలు చేస్తున్నట్లు

"ఇదుగో వెళ్తున్నాను" అని లేచి విసవిసా వెళ్ళిపోయాడు మూర్తి కొద్ది సేపైంతర్వాత 'మనం కూడా వెళ్దామా?" అన్నాను

"ఎక్కడికి? ఆ పిచ్చిముండ కోసమా? నువ్వెళితే వెళ్లు నే రాను" అన్నాడు రాఘవరావు

నా మనసులో ఆ మాట కలిగించిన కష్టాన్ని దాచుకోలేదు "మరీ అంత దారుణంగా మాట్లాడకు రాఘవరావ్" అన్నాను

"లేకపోతే ఏమిటోయ్? మహా ఆదర్శవీరుల్లాగా మాటలు"

వాదనలోకి దిగటంవల్ల ప్రయోజనంలేదని ఊరుకున్నాను మూర్తి అక్కడికి వెళితే ఏం జరుగుతుంది అనే ఆలోచన రావటంవల్ల కూడా మౌనం వహించానేమో! ఆమెను తీసుకురావటం సాధ్యమా? నెలకు నూట పాతిక తెచ్చుకుంటున్న గుమాస్తాగాడు మరో మనిషిని—అందులో వ్యాధిగ్రస్తురాల్ని—పోషించటం ఎలాగ? మూర్తి అక్కడికి అసలు వెళ్లనే వెళ్లడు అనుకో—బుద్ధికాలేదు.

కాని, జరిగిందంతేనని మర్నాడు తెలిసింది రాఘవరావు తన మాటే నెగ్గినట్లుగా ఛాతీ విరుచుకోవటం చూస్తే, వళ్లు మండింది. మూర్తి మీద కూడా కించిత్

కోపం వచ్చింది. చెప్పిన పనిచేసే స్థోమతు లేనప్పుడు బీరాలు పలకటం ఎందుకు? ఒకటిమాత్రం నిజం. ఆమె జీవితం ఎలాగోలాగ చక్కబడాలన్న ఆశ మాత్రం మా ఇద్దరికీ ఉన్నది రాఘవరావుకి అదీ లేదు

ఆ సాయంత్రం ముగ్గురం హోటల్లో కలుసుకున్నాం. కాఫీలు తాగుతుండగా రాఘవరావు, వెర్రి ముండ ఇందాక కనిపించిందోయ్'' అన్నాడు. ఆ పూట నేనామెన అక్కడ (అంటే కొండ దగ్గర) చూడలేదు ఏమైంది అనుకున్నాను

రాఘవరావు ఆ మాట అనేసరికి ''ఎక్కడ?'' అన్నాను

''రోడ్డుమీద మకాం గాంధీనగర్‌కి మార్చి నట్టుంది'' అన్నాడు

ముగ్గురం కాఫీలు ముగించి బైటికి వచ్చాం సిగరెట్లు వెలిగించుకుని నాలుగడుగులు వేశామో లేదో సేతుమాధవరావుగారు ఎదురైనాడు. మా వాళ్ళిద్దరూ తెలిసినవారే కావటంచేత ఆయన ఆగి పలకరించాడు రాఘవరావు నన్ను పరిచయం చేశాడు

''చాలా సంతోషం ఏం చేస్తూంటారు?'' అన్నాడతను

''ఏం లేదండి ఊరికినే ఉంటున్నాను'' అన్నాను

''ఆయనకేంలెండి! పెట్టి పుట్టినవాడు'' అన్నాడు రాఘవరావు

''అదేమన్నమాట! ఉద్యోగం పురుష లక్షణం అన్నారు ''

ఆయన గొంతు కూడా ఆయన ఆకారంలాగే నెమ్మదిగా, శాంతంగా ఉన్నది ఈ మనిషి భార్యను వదిలిపెట్టటం అంటే, అది చాలా అబ్బురం కలిగించే విషయమే ననిపించింది

''ఏమిటి ఏవో పెళ్ళి ప్రయత్నాలు చేస్తున్నార్ట ?'' అన్నాడు రాఘవరావు నలుగురం నడుస్తూండగా.

''అవునండీ ! అమ్మ ఊరుకోవటంలేదు ''

''నిజంగా మీది జాలి—పడవలసిన జీవితం ఈ సారైనా భగవంతుడు చల్లగా చూస్తాడని ఆశిద్దాం'' అన్నాడు రాఘవరావు

''ఏమండీ? మీ అత్తా, మామా లేరా'' అన్నాను

ఆయన నా వంక చిత్రంగా చూసి, ''అదేమిటి? అలా అడిగారు ఉన్నారే?'' అన్నాడు

''క్షమించండి మొదటిరోజునే ఇలా అడిగినందుకు ఆమె అంటే, మీ మొదటి భార్యను నేను నాలుగైదు నెలలుగా చూస్తున్నాను ఆమె నలా ఎందుకు వదిలేశారో వాళ్ళు?''

ఈసారి సేతుమాధవరావు ఆగిపోయాడు. ఆయన ముఖంలో కనిపించిన దిగ్భ్రాంతిని చూసి, నేను ఆశ్చర్యపోయాను ఐతే ఈ సంగతి ఆయనకివాళే తెలిసిందా? లేక ఆ వెర్రిది అతడి భార్య అని నాకు తెలిసినందుకు ఆశ్చర్యపోతాడా? సేతుమాధవరావు విస్మయోద్వృతి కొద్ది క్షణాలకు తగ్గింది చిత్రంగా అతని ముఖమంతా చెమట—పట్టేసింది అధరాలు వణకసాగాయి మూర్తీ, నేనూ ముఖ—ముఖాలు చూసుకున్నాము కొద్దిసేపటికి తెప్పరిల్లిన సేతుమాధవరావు ''నిజంగా మీరు చూశారా?'' అన్నాడు

''ఆc! కావాలంటే రాఘవరావు నడగండి'' అన్నాడు

ఆయన అతనివంక చూశాడు.

''చూసిన మాట నిజమే''

సేతుమాధవరావు తర్వాత ఏమీ మాట్లాడలేదు నిద్రలో నడుస్తున్నట్టుగా మాతో కలిసి నడవసాగాడు ఆయన ముఖంలో మారుతున్న భావాలని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించసాగాను మనిషి లోలోపల ఏదో తీవ్రమైన సంఘర్షణ జరుగుతున్నదనిపించింది విపరీతంగా కదిలిపోతున్నాడతడు

అలాగే నలుగురం పార్కుదాకా వచ్చాము ఒక చోట కూచున్నాము సేతుమాధవరావు కొద్దిసేపటికి కన్నీళ్ళు పెట్టుకోసాగాడు. ఏమనాలో, ఏం చెయ్యాలో దిక్కు తోచక కూచుండి పోయాం. నాక కొంత బాధ కలిగింది కూడా అతడితో ఆమె సంగతి అనకుండా ఉంటే, బాగుండిపోనేమో? అతని మనసుని కెలికిన వాణ్ణైనాను

రెండు—మూడు నిమిషాలు గడిచాయి

సేతుమాధవరావు మెల్లిగా తెప్పరిల్లాడు పై పంచెతో కళ్ళు అద్దుకుంటూ, ''నేను చాలా పాపాత్ముణ్ణి'' అన్నాడు.

''ఇందులో మీ పాపం ఏముందిలెండి'' అన్నాడు రాఘవరావు.

''లేదు రాఘవరావుగారూ! ఒక స్త్రీని క్షోభ పెట్టిన పాపం నాదే''

అతని మాటలు అర్థంకావటంలేదు నాకు అతనికి భార్యమీద నిజంగా ప్రేమ ఉంటే, ఎందుకు వదిలిపెట్టాడు?

సేతుమాధవరావు గొంతు సవరించుకుని అన్నాడు ''పాపం పుణ్యం భగవంతు డెరుగును మాస్టారూ! ఆమెను చాలా కష్టపెట్టాను నేను రాఘవరావుగారివంటి వారికి తెలుసు కూడా. ఆమె నోరెత్తేది కాదు ఏమో! నేను తప్పు చేశానేమో?''

రాఘవరావు వంక చూశాను అతని ముఖం వివర్ణమై ఉన్నది మామూలుగా ఉండటానికి ప్రయత్నిస్తూ, ''మీరు అనవసరంగా బాధపడుతున్నారు మాధవరావుగారూ! ఆమె గుణం మంచిది కాని మాట మీ అమ్మగారికీ బాగా తెలుసు ఆడవాళ్ళు సాధారణంగా పొరపాటు పడరు'' అన్నాడు

''అదే నా బాధ! ఆడవాళ్ళు పొరపాటు చెయ్యరనే ''


సేతుమాధవరావు తీరు అనుమానాన్నే కలిగించింది నాకు మనం అసహజం అని కొట్టి పారేసేవన్నీ అసంభవాలు కాదనే కోవలోనివాణ్ణే నేనూను పెళ్ళాన్ని రాచిరంపాన పెట్టి ఇంట్లోంచి ఆమెను వెళ్లగొట్ట గలిగిన వాడికి కూడా ఆమెయందు ఒక రకమైన అనురాగభావం ఉండడం అబ్బురం కాదు ఐతే అంతమాత్రంచేత ఏం సాధించినట్లు? వూరికే దిగులు పడుతూ కూచోవడంవల్ల ప్రయోజనం ఏమిటి? నిజమే; మనలో ఎవ్వరమూ పూర్తిగా ప్రయోజకులమూ కాము అది జీవిత సమస్యల విషయంలో సాకు కాలేదు కదా?

మరికొంతసేపటికి సేతుమాధవరావు పూర్తిగా తెప్పరిల్లాడు. అప్పటికి చీకటి పడుతోంది రాఘవరావు ''ఇహ లేద్దామా?'' అన్నాడు నలుగురం లేచాం నడుస్తూండగా, రాఘవరావు రహస్యంగా ''ఉత్త వెర్రి బాగుల వాడు భాయీ! అంతకన్నా మరేంలేదు'' అన్నాడు అది నిజమే! నలుగురం మెయిన్ రోడ్ దాటి సందులోకి తిరిగాం ఆ సందు దాటితే స్టేషన్‌కు పోయే రోడ్డు మౌనంగా నడుస్తున్నాం. వీధి దీపాలు వెలుగుతున్నా రోడ్డు




AGENTS FOR ANDHRA
ఆక్మి ట్రేడ్ ఏజెన్సీస్
విజయవాడ 1

దేశ రక్షణ నిధికై
ఉదారంగా విరాళాలు యివ్వండి




ప్రతి ఒక్క బాటిలుకు 63 సం॥ క్యాలండరు ఉచితం




## ఆమె కథ

మసకమసకగానే ఉన్నది, వీధిలో ఎవరూ నడవటం లేదు. నేను దిక్కులు చూస్తూ నడవసాగాను. ఒక ఇంటి గుమ్మంముందు కూచుని ఏదో తింటున్న ఒక స్త్రీని చూడంగానే నా కళ్లు ఆగిపోయాయి.

ఆమే!

చేతిలో ఏదో తిను బండారం ఉన్నది. ఆత్రంగా తింటోంది. మిగతా ముగ్గుర్లో ఎవరూ అది గమనించినట్లు లేదు. ఇందాక జరిగిన సనంతా గుర్తుకు రావటాన మౌనంగా ఏం జరగనట్లు నడవసాగాను. మేం ఆ దరిదాపుల కొచ్చేసరికి ఆఇంట్లోంచి ఒక లావుపాటి వాడు బైటికి వచ్చాడు. ఆమెను చూడగానే ఒక్క ఉదుటనపోయి, "దొంగ ముండా! ఎక్కణ్ణుంచో ఎత్తుకొచ్చి ఇక్కడ కూచుని తింటున్నావా? ఫో అవతలికి" అంటూ, ఒక్క తన్ను తన్నాడు.

అప్పటికి మా వాళ్లకి ఆమె ఉనికి తెలిసింది. ఆ లావాటి ఆయన ఆమెను బండబూతులు తిడుతూ, జుట్టు పట్టుకు లాక్కువచ్చి రోడ్డు మీద పడతోశాడు. వీధిలో నడుస్తున్న ఒకరిద్దరు పోగైనారు. ఆమె చేతిలోని ఆహారం అంత దూరాన పడిపోయింది.

"ఎవరండీ అది? ఏమిటి సంగతి?" అన్నాడు ఒకాయన.

"ఎవరో దొంగ ముండండీ! ఎక్కణ్ణుంచో గారెలు ఎత్తుకొచ్చింది. తింటోంది"

"ఎత్తుకొచ్చిందని ఎలా తెలుసు మీకు?"

ఆ పెద్దమనిషికి ఆ ప్రశ్న చిరాకు కలిగించింది "లేకపోతే ఈ ముండ కొనుక్కుందంటారా" అన్నాడు

మరి నలుగురు పోగైనారు.

"ఎవరైనా ధర్మం చేసి ఉండవచ్చునుగా?"

"ఆ సంగతి మాకూ తెలుసును అది పొట్టి దొంగముండ; నాకు తెలుసు."

ఆయనకి 'తెలియటం' అబద్ధమని మొహమే చెప్పింది. ప్రదర్శించుకోవటానికి అవకాశమూ, ధైర్యమూ లేని అతగాడి పురుషత్వం ఆ పని చేయించిందతడిచేత అంతవరకూ ఖరారు.

చేరిన గుంపులో ఒకాయన నేలమీద బోర్లబొక్కలా పడివున్న ఆమెమీద టార్చిలైటు వేసి, "అరె! రక్తం వస్తున్నట్లుందే?" అన్నాడు అంతా ఆత్రంగా ముందుకు వంగారు.

సేతుమాధవరావు గభాలున ఆమెను లేవనెత్తి, "ఎవరమ్మా నువ్వు?" అనుమాట సగంలోనే ఆగిపోగా ఖిన్నుడై నిలబడిపోయాడు.

రోడ్డుమీద కత్తుల్లా ఉన్న కంకరరాళ్ళు ఆమె ముఖాన్ని అక్కడక్కడా గాయపరిచినా, పెదిమలు చిట్లి రక్తం కారుతున్న ఆమె ముఖాన్ని అతను గుర్తుపట్టాడు నేను సరే, రాఘవరావు కూడా గుర్తుపట్టాడు

చుట్టూ మూగిన వారిలో కొందరు "అయ్యో పాపం" అన్నారు సేతుమాధవరావు ఆమెను మెల్లిగా ఒకచోట కూచోబెట్టి ముఖాన్ని తుడిచాడు నేను రోడ్డుమీద పోతున్న సోడావాణ్ణి కేకేసి ఒకటి కొట్టించి ఇచ్చాను రెండు నిమిషాలకి ఆమె తెప్పరిల్లింది.

వెలుతురు మాసి, చీకటి పుట్టినవేళ ఒకానొక పట్టణంలోని వీధిలో జరిగిన ఆ సంఘటనము అంత

కన్నా బాగా — మనస్సుకు హత్తుకునేగా చెప్పలే పోవటం నా దురదృష్టం కావచ్చును కాని, జరిగిన సంఘటన మాత్రం చేరిన సంపూర్ణాన్ని కదిలించింది

'శ్యామసుంద'రుడికి కోపం వచ్చింది అతను తాను చేసింది తప్పని అంగీకరించక, ఆ మాట అన్నవాళ్ళని నాలుగు దులపటంతో గలభా మరింత ఎక్కువైంది

కొంచెం సేపటికి సేతుమాధవరావు లేచి, లేచి, ఆమెను కొట్టిన వ్యక్తివైపు నడిచాడు అతనేం చెయ్యబోతున్నాడోనన్న ఆలోచన రాకముందే, ఆ లావతని చెంప చెళ్ళుమన్నది

మూగిన వారంతా నివ్వెరపోయారు

జన్మానికో శివరాత్రి అన్నట్లు, దొరక్క దొరక్క దొరికిన ఈ వీరత్వ ప్రదర్శనావకాశం ఆ రీతిగా మారటం చెందటంతో ఆ పెద్దమనిషి బిక్క మొహం వేసి రోషం తెచ్చుకుందామని విఫలయత్నం చేసి, గుంజుకుంటూ వెళ్ళిపోయాడు సేతుమాధవరావు వెంటనే ఏమీ జరగనట్లుగా రోడ్డుమీద పోతున్న రిక్షాని పిలిచి, అందులో ఆమెను ఎక్కించు కున్నాడు తానూ ఎక్కి కూచుని "వస్తాను" అని వెళ్ళిపోయాడు

ఆ మాటలోనే ఒక వేదాంగం ధ్వనించినట్లైంది నాకు

* * *

మరో వారం రోజుల తర్వాత సేతుమాధవరావు కనిపించాడు మనిషి చాలా మారిపోయాడు ముఖంలో ఎక్కడలేని జీవకళా వచ్చిపడిందనిపించింది నే కనిపించగానే, "ఆమె కోలుకుంటున్నది మాష్టారూ! నెల రోజుల్లో పూర్తిగా నయమవుతుందన్నారు డాక్టర్‌గారు ....... వస్తాను; మందు కొనాలి" అని వెళ్ళిపోయాడు

నా పక్కనే ఉన్న రాఘవరావుని కనీసం పలకరించనందుకు ఆశ్చర్యం వేసింది నాకు. "ఏమిటి సంగతి?" అన్నాను

రాఘవరావు ఒక్క క్షణం ఏమీ మాట్లాడ లేదు ఆతర్వాత, "లోకంలో ఇలాంటి వెర్రి సెదవ లుండబట్టే అడ్డమైన వాళ్ళకీ సంసారా లుంటు న్నాయి" అన్నాడు

అప్పుడు తెలిసింది ఆమె కథ ఏమిటో! ★

# తామరకొలను

1 —వ పేజీ తరువాయి

అంతవరకూ మౌనంగా కూర్చున్న కృష్ణమూర్తి

"నిజమేనమ్మా ఈ వాతావరణంనుండి కొంచెం దూరం పోతేనైనా, కాస్త మామూలు మని షిగా కాగలడేమో! అన్నట్టు బొంబాయి వెడితే ఏం?" అన్నాడు

"అక్కడెక్కడుంటాడు?"

"మన శేషగిరి ఉన్నాడుగా అమ్మా! రేపే వివరంగా ఉత్తరం రాస్తాను వాడికి కొద్ది రోజుల పాటైనా అలా వెళ్ళి రానీ కొత్తచోటు, కొత్త మనుష్యుల మధ్య పాత దుఃఖాన్ని విస్మరించవచ్చు."

"అలాగే కానీ, కాని, రమేశుడివల్ల శేషగిరి కేమైనా కష్టం కలిగేటట్టయితే మాత్రం వద్దు" అన్నారు శేషగిరిరావుగారు

"కష్టమేమిటి? అలా అనుకునే స్వభావం కాదు వాడిది. రోజూ తనతోబాటు 'క్లినిక్' కు తీసుకుని వెడితే, అది ఓ విధంగా మంచిదే అవుతుంది"

ఆరోజు రాత్రి పన్నెండు గంటలకు ఇంటికి వచ్చాడు రమేశ్ ఇంట్లోనివారంతా ఆ వచ్చిన కొత్త మనిషితో కలిసి, తనమీద గూడుపుఠాణి జరుపుతున్న శత్రువులా అన్నట్లు అందరివైపూ చురచురా చూసి తన గదిలోకి వెళ్ళి దఢేలున తలుపు వేసేసుకున్నాడు

"భోజనానికి రారా" అన్నారు సుశీలమ్మగారు.

"ఆకల్లేదు" తలుపు తెరవకుండానే సమాధానం వచ్చింది

రమేశుడిని ఎలాగైనా ఆ వాతావరణంనుండి తప్పించి వేరే చోటికి పంపాలని ఇంట్లో అందరూ నిశ్చయించారు ఆ విషయం శేషగిరి నుండి జవాబు వచ్చాకనే చెప్పవచ్చునని ఊరుకున్నారు

కృష్ణమూర్తి - ఉత్తరం చూసుకుని శేషగిరి "రమేశ్‌ని తప్పకుండా పంపు మర్యాం బెంగపెట్టు కోకు ముందుగా ఏ ట్రైనులో వచ్చేది తెలిపితే స్టేషనుకు వస్తాము" అని రాశాడు

కృష్ణమూర్తి తల్లిదండ్రులతో ఈ విషయం చెప్పాడు సాయంకాలం తమ్ముడిని

"రమేశ్! నాలుగు రోజులపాటు ఎక్కడకయినా వెళ్ళి వస్తావుట్రా నీకూ ఇంట్లో ఏమీ తోచన ట్లుంది" అని అడిగాడు

"ఎక్కడికి వెళ్ళమంటావ్? ... నే నెక్కడికీ వెళ్ళను ఇక్కడే ఉంటాను

"అలా కాదు, నీ ఇష్టంతో మాకు కావాలి. మద్రాసు, బొంబాయి—ఎక్కడికైనా సరే, కొద్ది రోజులు వెళ్ళి రా మనస్సు కాస్త కుదుటబడు తుంది. ఈమారు పరీక్ష పోయిందని బెంగెట్టు కోకు. వచ్చే సంవత్సరం చదువుద గాని నువ్వు సంతోషంగా ఉండటమే మాకు కావలసిందీనూ"

ఏం బదులు చెపుతాడా అని కృష్ణమూర్తి ఎదురుచూస్తున్నాడు కాని, రమేశ్ మాట్లాడ కుండా, అక్కడినుండి వెళ్ళిపోయాడు రెండు రోజులు కృష్ణమూర్తి తమ్ముడిని కదిలించలేదు మళ్ళీ మూడోరోజున

"ఏమని నిశ్చయించుకున్నావ్?" అని అడిగాడు

"నే నెక్కడికీ వెళ్ళను" ముక్తసరిగా జవాబిచ్చాడు రమేశ్

"కొన్ని రోజులు ఎక్కడికైనా వెళ్ళి వస్తే బావుంటుంది."

"నేను మీకంత భారంగా ఉన్నానా ఏం?"

తమ్ముడి మొరటు మాటలకు కృష్ణమూర్తి మనస్సు చివుక్కుమంది. అన్నయ్య—మొహం పల్ల బడటం చూసి, తను అంతమాట అనకుండా ఉండాల్సింది అనుకున్నాడు రమేశ్

"నువ్వు మాకు భారమని నేను చెప్పలేదురా తమ్ముడూ! నీకు మనస్సేమీ బాగాలేదు అందుకే జ్ఞాపకాలతో బాధపెట్టే ఈ ఇంటి వాతావర ణాన్ని వదిలిపెట్టి అలా వెళ్ళి వస్తే మంచిదని పించింది చెప్పాను, అంతే, ఇష్టంలేకపోతే వద్దులే" అని కృష్ణమూర్తి అక్కడినుండి వెళ్ళిపోయాడు

రమేశ్ రెండు రోజులు ఆలోచించి ఆఖరికి

"అన్నయ్యా! నువ్వు చెప్పిందే నిజం నాలుగు రోజులపాటు ఎటైనా తిరిగి వస్తాను" అన్నాడు

"కృష్ణమూర్తి తమ్ముడిలోని మార్పుకు సంతోషించినా, దాన్ని పైకి కనబడనీయక

"అలాగే; ఎక్కడికి వెళ్ళాలనుకుంటున్నావ్?" అని అడిగాడు

"నా కెక్కడికి వెళ్ళాలనే ఊహ కూడా లేదు నువ్వే చెప్పు."

"నన్నడిగితే బొంబాయి వెళ్ళటం మంచిది అక్కడ నా స్నేహితుడు శేషగిరి ఉన్నాడు నీకూ తెలుసుగా వాళ్ళింట్లో ఉండవచ్చు అతనూ ఇక్కడే ఉంటే నీకూ బాగా కాలక్షేపం అవుతుం దని నా అభిప్రాయం నువ్వూ ఆలోచించుకో నీకు ఇష్టమైతేనే అక్కడికి వెళ్ళు" అని ముగించాడు కృష్ణమూర్తి

రమేశ్ బొంబాయి వెళ్ళటమే నిశ్చయ మయింది కాని అతడు రైలు ఎక్కే వరకూ ఎవరికీ నమ్మకంలేదు క్షణక్షణానికి మనసు మారుతూ ఉంటుంది చివరి క్షణంలో "నేను వెళ్ళను" అంటే కూడా ఆశ్చర్యపడక్కర్లేదు అదే ఆరాట పడుతున్నారు అందరూ

కృష్ణమూర్తీ, శేషగిరిరావుగారూ స్టేషనుకు వెళ్ళి రైలెక్కించా రతనిని

"డబ్బు కావాలంటే రాయి సంకోచపడకు" అన్నాడు కృష్ణమూర్తి

"రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్త అక్కడ చాలా రద్దీగా ఉంటుందిట."

రైలు వెళ్ళాక, "ఇక తిరిగి వచ్చేటప్పటికి రమేశ్ మామూలు మనిషి అయితే చాలు" అను కుంటూ, ఇంటిమొహం పట్టారు తండ్రీ కొడుకులు.

రమేశ్ ఇంత దూరపు ప్రయాణాన్ని చేయటం ఇదే మొదటిమారు మెడికల్ కాలేజి చదువు ఇలాంటి ప్రయాణాలను చేసే అవకాశాన్ని ఇవ్వలే దతడికి దసరా, క్రిస్టమస్ శలవుల్లో స్నేహితులతో కలిసి జోగ్, శివసముద్రం—ఇలాంటి ప్రదేశాలకు మాత్రమే వెళ్ళి వచ్చాడు

నిరాశా, నిస్పృహలు మూర్తీభవించినవాడిలా కనిపిస్తూ, ఒంటరిగా, దిగులుగా ప్రయా ణిస్తున్న రమేశుడి రూపం తోటి ప్రయా ణికుల్లోని ఓ వృద్ధుడిని ఆకర్షించింది

ఆయన కాఫీ దొరికే ప్రతి స్టేషనులోనూ కాఫీ త్రాగి

"మైసూరు— కాఫీయే కాఫీ, బొంబాయి వెడితే ఇహ ఇంట్లోవాళ్ళు చేసే "చా" యే గతి. కాని, చూశారూ! తెల్లవారి లేవగానే ఓ కప్పు మైసూరు—కాఫీ తాగందే ఉండలేను నేను కాఫీ కోసం సయాన్ నుండి దాదర్ వెళ్ళి ఉడుపి హొటల్లో కాఫీ త్రాగి వస్తాను తరువాతనే నా బిజినెస్ ప్రారంభం" అనేవారు

"ఏం బిజినెస్సూ" అని రమేశ్ అడగాలని ఆయన వాంఛ

కాని, రమేశ్ ఏమాత్రం కుతూహలం కనపర్చ లేదు ఇంకో ప్రయాణికుడు అడిగాడు